Regd No. H. 45 M 3813

గోలకొండపత్రిక

102516 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ తా. ౧౭౭౪ చిత్రభాను మార్గశిర శు॥ ౭ (౧౦-౩-౧౩౫౨ఫ.) సోమవారము ● సంచిక ౬౧

టునీషియాలో బ్రిటిషు వారి ఎదురు దాడులు

డాకారులో మిత్రమండలికి మూలస్థానములు

[illegible]

చైనా

[illegible]

నయూను

[illegible]

ఐవరీకోస్టు

[illegible]

మధ్యధరాసముద్రము

[illegible]

చిట్టగాంగు మీద మళ్లీ దాడి

క్రొత్తఢిల్లీ, డిసెంబరు ౧౧

నిన్న మధ్యాహ్నం కొన్ని జపాను బాంబరు విమానాలు పోరాటపు విమానాల సహాయంతో మళ్లీ చిట్టగాంగుమీదికి వచ్చి చాలా బాంబులు పడవేసెననియు, కొద్ది నష్టం మాత్రమే సంభవించెననియు ఇండియా యుద్ధకార్యాలయం ప్రకటన తెలుపుచున్నది. శత్రువిమానాలను ఎదుర్కొన్న బ్రిటిషు విమానాలలో ... బ్రిటిషు విమానాలు ... నష్టమైనవి. ...

—అ.ప్రె.

వాటిలో రెండు మునిగిపోయినవి. ఒక యిటాలీయ టార్పిడో నౌకమీద అకేర్యాక్ ... ఉత్తరఆఫ్రికాలో బ్రిటిషు ... మాల్టానుండి ... బ్రిటిషు ... శత్రు నౌకలను ... ౧౧ నౌకలను చెడగొట్టినవి.

టూలాను

[illegible]

డార్లాను

[illegible]

లిబియా

[illegible]

హ. ఘ. వ. నిజాంస్టేటురైల్వే

నోటీసు.

ఈ క్రింద చూపించబడిన రైళ్ళు వాటి ఎదురుగా చూపించబడిన తేదులనుండి రద్దుచేయుట అవసరమని కార్యనిర్వాహక సంఘము వారు విచారముతో తెలుపుచున్నారు.

8 అప్ గం ౯-౩౦ లకు సికింద్రాబాదునుండి వాడికి పోవునది —౧౧ డిసెంబరు ౧౯౪౨ నుండి

7 డౌన్ గం ౧౮-౫౫ లకు వాడినుండి సికింద్రాబాదునకు వచ్చునది —౧౨ డిసెంబరు ౧౯౪౨ నుండి

37 అప్ గం ౧౦-౨౦ లకు మహబూబునగర్ నుండి సికింద్రాబాదుకు వచ్చునది —౧౦ డిసెంబరు ౧౯౪౨ నుండి

38 డౌన్ గం ౧౭-౪౦ లకు సికింద్రాబాదునుండి మహబూబునగరుకు పోవునది —౧౦ డిసెంబరు ౧౯౪౨ నుండి

ఈ సర్వీసులు పరిస్థితులనుబట్టి మరల నారంభించును

సికింద్రాబాదు
౧౦ డిసెంబరు ౧౯౪౨

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర మార్గశిర శు॥ ౭ సోమవారము

పరిశ్రమాభివృద్ధి

యుద్ధముమూలాన ఇతర దేశాలలో క్రొత్త పరిశ్రమలు స్థాపింపబడెను. క్రొత్తవస్తువులు కనిపెట్టబడెను. యుద్ధముచేయుదేశాలైతే రాత్రింబగళ్లు మారణయంత్రాలను, బాంబులను, మందుగుండ్లను, తుపాకులను, మరఫిరంగులను, టాంకులను మున్నగువానిని సిద్ధముచేయుటలో తమఅన్నికర్మాలయములను వినియోగించుచున్నవి. ఇదేసమయమున వందడిలోపసమారాధనవలె తటస్థదేశాలుతమపరిశ్రమలను వ్యాపారాన్ని వృద్ధిచేసుకొని అపారంగా లాభముపొందుచున్నవి. కాని, దరిద్రనారాయణుని విహారభూమియైన హిందూస్థానమువంటి కానిన దేశాలుమాత్రము ఉన్నచోటనే ఉన్నవి. యుద్ధమునకుపూర్వమునుండియే పాపం సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు నెత్తిన నోరు పెట్టుకొని శంఖము పూరించెను. పరిశ్రమలను అందులోను పెద్దపెద్దపరిశ్రమలను స్థాపించండి అని పరిపరివిధాల ప్రభుత్వాన్ని ప్రబోధించెను. కోటీశ్వరులకును జెప్పెను. కాని వినువారే కానరాకపోయిరి.

మనదేశములో రాజులు, మహారాజులు, నవాబులు, సుల్తానులు, పాదుషాలు లెక్కలేనంతమందికలరు. ౫౬౦కి పైగా ఉండే దేశీ రాజులు సాధారణముగ పదిప్రతిశతసంఖ్య తప్పితే తక్కినవారందరును తమ రాజ్యాదాయములో నూటికి ౧౫నుండి ౨౫వరకు తమ అంగరంగభోగములకు తీసుకొనుచున్నారు. వారి యీద్రవ్యమంతా యేమగుచున్నట్లు? మనదేశములో కోటీశ్వరులుకూడ యున్నారు. కాని వారు క్రొత్త పరిశ్రమలకు పూనుకొనరు. అభివృద్ధిక వచ్చిన దేశాలలో క్రొత్తపరిశ్రమలను స్థాపించువారికి ప్రభుత్వమువారు గ్యారంటీయిత్తురు. ప్రభుత్వమువారు సర్కారీ అవసరాలకై అట్టిపరిశ్రమలలో సిద్ధమైనవస్తువుల కొందురు. మరియు వారికి సర్కారీకోశమునుండి అగ్గువవడ్డీతో ద్రవ్యసహాయము చేయుదురు. మనదేశములో అట్టిసహాయము కానరాదు. "మేము మోటార్లను సిద్ధముచేస్తాము. విమానాలున్నా యుద్ధావసరమున్నదికదా కొంటారామరి" అని సర్ మోక్షగుండం బ్రిటిషిండియా ప్రభుత్వాన్ని అడిగియుండలేదా? అట్లు మాట యిచ్చేవీలులేదని వారనియుండలేదా? ఇకపరిశ్రమలు వృద్ధికావలెనన్న ఎట్లగును? కాంగ్రెసువారు ఆర్థిక ప్రణాళికను చాలాకష్టపడి సిద్ధము చేసిరి. దాని ఫలితము లేకపోయెను. కాని వారుమాత్రము జెయిళ్లలో పడింది మాత్రము స్పష్టము!

మనదేశములో రబ్బరు దొరకదు. యుద్ధానికిపూర్వమే యీ దేశములోని అడవులలో వాటికి అనుకూలమయిన భూములలో రబ్బరు చెట్లను వృద్ధిచేయించియుంటే యీనాడు మలయా, తూర్పుదీవులను పోగొట్టుకొని రబ్బరుకిక్కడైం దేశాసి చేతులుపిసుకుకొను అవసరములేకుండెడిదికదా! హిందూస్థానములో ఏటేట ఒక మలేరియా చలి జ్వరాల వలన మాత్రమే ౧౦ లక్షలమందికిపైగా చనిపోవుచున్నారుగదా! మనకు సింకోనాచెట్లు వాటినుండిసిద్ధమైన క్వైనా ఎంతఅవసరమో చెప్పనక్కరలేదుకదా! మనదేశములో వాటిని పెంచిరా? జపానుమిత్రకాద్వీపాలలో, మనమిత్రులగు డచ్చివారి దీవులలో ఉన్నవికదా యని మురిసిపోయినాము. ఇప్పుడవి మనశత్రువుఅగు జపానుచేతిలో పడిపోయెను. మరల దిక్కులు చూడవలసివచ్చినది. ఇతర దేశాలలో ఒకటి లేకపోతే దానికి ప్రత్యామ్నాయము ఏమిఅని విశ్వామిత్ర సృష్టిని చేయుచుందురు. మనదేశములో కిరోసిన్ కరువైంది. పెట్రోలు లేకనైంది. టిన్ మున్నగులోహాలు మనకులేవు ఇకేమిచేయవలెను? మన నూనెలనుండి కిరోసిన్ చేసేవనిని తీసికొనవలెనని ప్రయత్నించుచున్నారు. ఇట్లింకెన్నియో సృష్టించవలసియుండును. సృష్టిచేసే సైన్సువేత్తలేమైనా కోటీశ్వరులా? వారికి ప్రభుత్వము సహాయముచేయకుంటే వారేమిచేయగలరు? మనదేశములోని సైన్సువేత్తల తెలివి అంతయు సహాయహీనతచేతను, ప్రోత్సాహములేమిచేతను వ్యర్థమై నశించిపోవుచున్నది. మనసైన్సువేత్తలు తమ శాస్త్రజ్ఞానాన్ని, క్రొత్తసృష్టికి, దేశసంపదభివృద్ధికి వినియోగించుటలేదు. ఏ సర్ - పి - సి. రాయియో, ఏజగదీశచంద్రబోసో, ఏ సర్ - రామనో ఉన్నారులెండు. ఇంత విశాలదేశమందు ఇంతటికనిష్ఠికాభిష్ఠితులైన సైన్సువేత్తలున్నారంటే అదొక ఘనత కాదు.

ఇది బ్రిటిషిండియాకథ.

ఇంగ్లీషు ప్రభుత్వానికి స్వార్థముచే మన పరిశ్రమాభివృద్ధిపై అభిమానము లేకపోవచ్చును. ఇంగ్లాండు దేశవాసులు మనదేశమున వర్తకము చేస్తూచేస్తూనే గెలుచుకొన్నారుకదా వారు ఇప్పటికిని వర్తకము చేస్తూఉండడానికే మనదేశానిని కాంక్షించుచున్నారు. రేపటికిమాత్రము కాంక్ష వారిలో తటాలునమారిపోతుందా? అదికల్ల! చర్చిలు మహాప్రధానిగారు రౌండుటేబిల్ కాన్ఫరెన్సులో ఏమిసెలవిచ్చిరి. ఇండియాను ఇంగ్లీషువారు వదులుకుంటే యెందుకుపనికిరాని జాతి అయిపోతారనలేదా! అనాటి ముచ్చట ఇప్పటికుపాతబడిపోయింది. మనిషిలో ఏమైనామార్పు వచ్చిందంటారా లేదు? ఉత్తరఆఫ్రికాలో ఒకదిక్కు రోమెల్ పారిపోతున్నాడు. ఒకదిక్కునుండి అమెరికా ఇంగ్లీషుసేన లల్జీరియాను ఆక్రమించుకొంటూన్నది. మరొకదిక్కు చర్చిల్ మహాప్రధానిగారు "నే నెవరనుకొన్నారు? నేను బ్రిటిషు సామ్రాజ్యాన్ని దివాలాతీయించేదానికి యీ మంత్రిపదవిని ఒప్పుకొన్నా ననుకొన్నారా? తప్పు తప్పు అదెన్నటికిని కాదు." అని గర్జించలేదా?

అయితే దేశీసంస్థానా లేమిచేయుచున్నవి? "మాది ఒక విశిష్టస్థానము. మేము చేయగలిగిన విశిష్టసేవకలదు" అని నవనగరు మహారాజులుంగారు మొన్న మొన్ననే ఇంగ్లాండులో తమ దేశీప్రభుసోదర వర్గపక్షాన్ని ఒకగొప్పఉపన్యాసం విసిరియుండిరికదా! మరెట్టి విశిష్టత వీరికున్నట్లు? దేశీసంస్థానాలలోని ప్రజలు రామరాజ్యంలో నున్నట్లేనా? హాజెల్ ఒకర కలోఫతుగా నున్నట్లేనా? దేశీసంస్థానాలలో నూటికి ౯౦కి విద్య చెప్పించే ఆలోచన ఏ దేశీప్రభువైనా చేసెనా? న్యాయసంస్థాపన, నిష్పాక్షికత, మతపక్షపాతములేకుండా ఏప్రభువైనా వర్తించుకొనెనా? కొందరు పూజ్యా లున్నారులెండి. బహుళసంఖ్యాకులనుగురించియే చెప్పుచున్నాము. దేశీసంస్థానాలు తలచుకొంటే యెంతో అభివృద్ధి అవుతుంది: బ్రిటిషిండియాలో కాని దేవాలయప్రవేశము తిరువాన్కూరులో అయ్యెను. అఖిలభారతదేశమం దేమూలను లేని స్త్రీవిద్య నూటికిరంకి పైగా విద్యవచ్చిన స్త్రీలు కొచ్చిన్ లో ఉన్నారు. జలపాతాలతో అగ్గువవిద్యుత్తునుసృష్టించి పరిశ్రమలకు మైసూరు దోహదమిచ్చినది. రైతుల దైన్యమును బహువిధముల హైద్రాబాదుప్రభుత్వము తొలగించుచున్నది. బరోడాలో హిందూసంస్కారశాసనములు బ్రిటిషిండియాలో కానివి తుదకు విడాకులశాసనమున్నూ అయినవి. కావున యీసమయములో దేశీసంస్థానప్రభువులున్నూ, కోటీశ్వరులున్నూ దేశాభ్యుదయమునకు పనికివచ్చుపరిశ్రమలను విరివిగా స్థాపించి యుద్ధానంతరము మనము రాజకీయదాస్యమునుండి కాకున్నా ఆర్థికదాస్యమునుండియైనా విముక్తుల మగునట్లు చేయుదురుగాక!

ప్రధానమంత్రిగారి నిజామాబాదు దౌరా

౧౨ డిశెంబరు ౧౯౪౨

ప్రధానమంత్రి ఛత్తారి నవాబుగారు ౧౨ డిశెంబరునాడు నిజామాబాదు వెళ్లెదరు. [illegible] పరిశీలించెదరు. [illegible] ౧౪ డిశెంబరునాడు [illegible] వెళ్లెదరు. [illegible]

నిజాంసాగర్, [illegible] పరిశీలించెదరు.

౧౮ డిశెంబరుతో [illegible] వెళ్లెదరు. మరియు నిజామాబాదునుండి హైద్రాబాదుకు వాపసు విచ్చేయుదురు.

(అ.ప్రె.)

...

[illegible] మంత్రియగు [illegible] గారు [illegible] నిజాంసాగర్ వెళ్ళియున్నారని తెలియుచున్నది.

...

అఖిల హైద్రాబాదు విద్యార్థి సంఘము యొక్క సమావేశము ౭ జనవరితో [illegible] జరుగును. [illegible] విద్యార్థులు ఇందు పాల్గొనిరి.

...

సైకిళ్లకు దీపము మరియు [illegible] పెట్టనివారిని అరెస్టు చేయుచున్నారు; [illegible] కొందరికి [illegible] విధించబడినది.

[దక్కన్]

...

హైద్రాబాదు, ౯ డిశెంబరు

[illegible] అరెస్టు చేయబడినట్లు తెలియుచున్నది.

* * *

[illegible]

...

[illegible]

...

[illegible]

...

పరిశ్రమాభివృద్ధికై ధనవంతుల కర్తవ్యము

హైదరాబాదు పారిశ్రామిక ప్రదర్శనంలో మ. ఘ. వ. ప్రభువు గారి ప్రారంభోపన్యాసము

హైదరాబాదు, డిశెంబరు౧౧

"ఇప్పుడు యుద్ధమువలన దేశములోనికి కొన్నిరకముల వస్తువుల దిగుమతి ఆగిపోయినది. [illegible] హైదరాబాదు పారిశ్రామిక ప్రదర్శనమును ప్రారంభించుచు [illegible] ప్రభువుగారు చెప్పిరి.

"మనదేశములో [illegible] ప్రతి దేశ చరిత్రయు చాటుచున్నది.

దేశములో [illegible] ప్రభుత్వము [illegible] నిరుద్యోగము తగ్గించుటకు తోడ్పడినవారగుదురు. [అ.ప్రె.]

సంచార గ్రంథాలయము

[illegible] గ్రంథాలయము [illegible]

ఇట్లు విధేయుడు
ఎస్. భూపతిరెడ్డి దేశసేవకుడు,
[illegible]

రైతులకష్టములు ప్రభుత్వమునకు విజ్ఞప్తి

గంగధర తా. కరీంనగరు ౮-౩-౪౨

[illegible]

ఎం. శ్రీపతిరావు వ॥ రామకిషనరావు

మాలు శాఖ వారికి విజ్ఞప్తి

లక్ష్మీపురము ౨౯-౩-౫౨-

ప్రభుత్వకిస్తు వసూలగుటకు ఒకనెలయున్నది. కాని పటేలుపట్వారీలు రెండునెలలు ముందే వసూలుచేసుకొందురు. మెదకు, నిజామాబాదు, నల్లగొండ, కరీంనగరంజిల్లాలు తిరిగి రైతుల దుస్థితి గమనించితిని- రైతుకు తన కెంతకిస్తు చెల్లించవలయునో తెలియదు రశీదులు ఇవ్వకపోవచ్చును- తావానులు, గైరమామూలు తగిలేటిది కిస్తుచెల్లించుకోలే తెలియదు. ఒకరైతు ధైర్యముతో కిస్తుచెల్లించి రశీదు ఇవ్వమన్న పట్వారీలుగర్జించి తిట్టుదురు-అధికముగనైనను వసూలుచేయుదురు- రైతుల ఈ కష్టములన్ని తెలుసుకొని, సిరిసిల్ల పూర్వపు తాలూకాదారుగారు [illegible] చాలమంచి కట్టుదిట్టములు చేసినారు-

౧-జమీను కిస్తుబందులు తయారు చేయించి ప్రతిరైతు సంతకముపెట్టించి కిస్తుఎంతని తెలుపే ఏర్పాటు చేసిరి.

౨-కిస్తుబందీలు చావడిలో వ్రేలాడగట్టించే ఏర్పాటుచేయించిరి-

౩-ప్రతిరైతుకు కిస్తుచెల్లించేపుస్తకములు వేయించి తహశీలునుంచి పంచిపెట్టించిరి-

౪-ప్రతిరైతువద్ద పావతిబహీపరిశీలించి రైతు నుండి చెల్లించినకిస్తు ఎంతఅనిఅడిగి రశీదుచూచుకొని ఎక్కువవసూలు చేసిన పట్వారిని బర్తరఫుచేసిరి-

౫-రైతుకు పన్నునకలిగించే సదుపాయం [illegible] పట్వారి బర్తరఫు చేయబడుచుండెను-

శ్రీ [illegible] గారు సిరిసిల్ల రైతులకు చాలమేలుచేసిరి- [illegible] ఈ సదుపాయములు జరుపుటకు [illegible]

ఇట్లు

ఎస్-భూపతిరెడ్డి: రైతుసేవకుడు

లక్ష్మీపురముగ్రామము,

తా॥ సిరిసిల్ల

సిరిసిల్ల తాలూకాకు ప్రత్యేకమాఫీ అవసరము

[illegible]

ఇట్లు

సిరిసిల్లతా॥ రైతులపక్షాన

సి-నరసింగరావు, బి.ఎ.బి.ఎల్.

ఎస్-భూపతిరెడ్డి రైతుసేవకుడు-

రాత్రి పాఠశాల

[illegible]

తైబజారిపన్ను

(స్వ. వి) ౧-౩-౫౨

హైదరాబాదులో "తైబజారు" [illegible]

పగటిదొంగలు

[illegible]

కరువుబాధ

[illegible]

నూతనధర్మశాల

[illegible]

జి. రమునాథ్ మాల్

[illegible]

తుపాకుల ప్రేస్సులు

(స్వ. వి.)

[illegible]

పునాసపైరు దుస్థితి

లక్ష్మీపురము ౧౧-౩-౫౨

[illegible]

ఇట్లు

సిరిసిల్లతాలూకా రైతులపక్షమున

ఎస్. భూపతిరెడ్డి రైతు

లక్ష్మీపురము తాలూకా సిరిసిల్ల

అభిప్రాయవివరణ

అలీజనాబు నవాబు హసన్ నవాజ్ జంగ్ బహద్దరు: సర్కారీసైన్యదళమునకు మరియు వైద్యశాఖకు కార్యదర్శి

ఈఫార్మసీని చూచిన తరువాత నాకుచాలా ఆశ్చర్యముకలిగినది నిజముగా ఇట్టిఔషధములు చాలావిలువగలవి ఇవి వివిధములయిన లోహములు మరియు రత్నములతో తయారుచేయబడినవి. మందులుచాలాయున్నవి. మందులుచాలాచాకచక్యముతో తయారుచేయబడినవి. ఇవి సులభశైలిలో మంచిగా అమర్చబడినవి. ధరలుచాలాసరసము [illegible] జనార్దనగారు కేవలము వైద్యములో నేర్పరియేగాక చాలాఉత్తమమైన మందులు చేయగలవారని నాకు ఈఫార్మసీ నిచూచినతరువాత తెలిసెను వీరుఆయుర్వేదజ్ఞులు వీరి అనుభవమును అధులు లోనికి తేగలిగినవారు అయినందులకు నేను వారిని చాలాప్రశంసించుచున్నాను

మలేరియా జ్వరము.

నేలవేము

(ఎం. దేవీప్రసాద్ యాదవగారు)

దీనిని సంస్కృతభాషలో కిరాతతిక్త యనియు, హిందీలో చిరాయత యనియు, అరబ్బీలో ఖజాబుల్ రజీ యనియు, ఫార్శీభాషలో నేనేహిందీ యనియు, బెంగాలీలో చిరతా తేత సేహారనింబ యనియు, మహారాష్ట్రములో చిరాయత్ యనియు, గుజరాతీలో కరాతు అనియు, సింధిభాషలో చిరాతు అనియు తెలుగుభాషలో నేలవేమయనియు, లాటినులో యాండ్రోగ్రేఫ్స్ అనియు యూనానిలో కాలమేఘమనియు చెప్పెదరు.

నేలవేము ఏకవార్షిక వృక్షజాతిలో చేరినది. ఇది రెండుమూడడుగుల యెత్తుగా పెరుగును. ఆకులు కొంచెము పొడవుగా నుండును, పువ్వులు తెల్లగానుండును. దీనిరుచి చేదుగానుండును. నేలవేము తీపిగాను, చేదుగాను రెండువిధములుగా నుండునని కొన్ని నిఘంటువులలో వ్రాయబడి యున్నది, ఇది నేపాళదేశములో విరివిగా వృద్ధి యగుచుండును. మన తెలుగుప్రాంతములోగూడ నిది యెక్కువగా పెరుగుచుండును.

గుణము:- నేలవేము చేదుగా నుండుటవలన శరీరమందలి యుష్ణమును శమింపజేసి చల్లదనము కలిగించును, ఇది విరేచనము కలిగించుటయే గాక రక్తమును శుద్ధపరచును. రక్తక్షీణతబాపును. శ్లేష్మ పైత్యముల హరింపజేయును. కుష్ఠరోగ ... క్రిములను నశింపజేయును, దగ్గు దాహము జ్వరము బాధ వీనిని పోగొట్టును.

నేలవేమునుగూర్చి "దక్కన్ హకీము" మాసపత్రిక ... సంపుటములో ... అహమదుద్దీన్ హకీము గారిచే ఇట్లు వ్రాయబడియున్నది: "కాలమేఘము (నేలవేము) ఈరెండు మలేరియా జ్వరమునందక్కర ... కాకుండుటయే గాక మంచిఫలితము చేకూర్చును. హిందూదేశమందలి వైద్యులు శాస్త్రజ్ఞులు ఈచెట్టు ఔషధములో విస్తృతముగా ఉపయోగింపవచ్చునని పరిశోధనచేసి ... రు. ఈచెట్టు బంగాళా దేశమందు ఎక్కువగా పెరుగును. దీనిని హిందీభాషలో కరాంతమనియు గుజరాతీలో కరాయతా యనియు అరబ్బీలో ఖజాబుల్ ... బెంగాలీలో చిరాయత యనియు ... వచించినారు. దీని యుత్పత్తి బంగాళాదేశమనియు ... తెలుగుభాషలో నేలవేమనియు లాటిన్ లో యాండ్రోగ్రేఫ్స్ అనియు పిలుతురు. క్వయినా కంటె నేలవేము మలేరియా జ్వరమునకు మంచిదని డాక్టర్ ... అభిప్రాయమిచ్చియున్నారు. ... శరీరము కొన్ని మర్దనములు చేసినచో నేలవేము జ్వరమును తగ్గించుటయే గాక శ్లేష్మమును తొలగించును. ఉదరమందలి క్రిములను నశింపజేయును.

కలకత్తా బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ వారు నేలవేముతో యాండ్రోగ్రాఫిస్ ... తయారుచేసినారు. ... నేలవేము ... వారు ... నేలవేముతో ఎక్స్‌ట్రాక్టు తయారుచేసినారు. ఒక పౌండు లిక్విడ్ ఎక్స్‌ట్రాక్టు ... రూపాయలకు దొరకుచున్నది. ఇది హైదరాబాదులో అందరి కెమిస్టులదగ్గర దొరకుచున్నది.

పూనా, సాతారా, సివిల్ సర్జన్ డాక్టర్ ... నేలవేము పూర్వోత్తరముల ... క్వయినా, ... హైడ్రోక్లోరైడ్ క్వయినా ... ఉపయోగించుటలో ... క్వయినా ... ఔషధముగా ... అపస్మారము ... మొదలగు ... వికారములు కలుగునని ... "హకీము దక్కన్" మాసపత్రిక ... పుటములో తెలిపినారు.

... మనదేశ మందలి ఆయుర్వేద వైద్యులుగూడ మలేరియా (శీతజ్వరము) నందు క్వయినాయే ఉపయోగించుచున్నారు. క్వయినాకంటె మంచి నేలవేము ... దేశములో ... పెద్ద ... జ్వరము ... క్వయినా ... నేలవేము ... మలేరియా జ్వరమునకు ... నేలవేము ...

... తనకు పెట్టి పుచ్చుకున్నచో హరించును- ఇదియు శార్ఙ్గధరప్రోక్తము.

నేలవేమువాడకమునకు సంబంధించిన పద్ధతులు ... గ్రహించి మార్గములు ... మూడుపర్యాయములు ... నీటితో సేవించిన మలేరియాజ్వరము తప్పక నిలిచిపోవును (హకీము దక్కన్ ... సంపుటము) ... నేలవేము చేరియున్నది. నేలవేము పత్తి విప్పలిగత్తు ... పిప్పళ్లుపత్తు వీటిని పేయున్నరసీటిలో వైచి మరు ... భాగముకట్టి ... కొంచెము ... ఒక సీసాలోనుంచి, ఒక ... లో సమానము పిడికిలి సేవించినచో మలేరియాజ్వరము తొలగును. ఇది కొద్దమునకు ఎదురుదరముకు మంచిది.

లిన్లిత్గో గారి వైస్రాయి అధికార కాలావధి హెచ్చింపు

లిన్లిత్గో గారు వైస్రాయిగను, ఇండియా గవర్నరుజనరలుగను మొదటగా 1936 ఏప్రిలు నెలలో అధికారము వహించిరి. వారి అధికారకాలము 1941 ఏప్రిలు నెలతో సమాప్తము కావలసియుండగా ఒక సంవత్సరము పొడిగింపబడినది. ఇప్పుడు 1942 ఏప్రిలు నెలతో అది సమాప్తము కావలసియుండగా ఇప్పుడు మరల వారే 1943 అక్టోబరు నెలవరకు అధికారములో ఉందురని బ్రిటిషు ప్రభుత్వము వారు చేసిన నియామకమును బ్రిటిషు చక్రవర్తిగారు ఆమోదించినారు.

మిడ్నపూరు జిల్లాలో అరాజకము

బెంగాలు రాష్ట్రములో మిడ్నపూరు జిల్లాలో అరాజక స్థితిగా నున్నదట. అందువల్ల అక్కడ ఇటీవల గాలివాన చే నష్టపడిన ప్రదేశములో జనులకు ప్రభుత్వము వారు సహాయము సరిగా చేయలేకపోవుచున్నట్లు డిసెంబరు వరకు వెల్లడి చేసిరి. [illegible] సహాయము చేయుటకు అధికారులను అనధికారులను పంపిన ప్రయత్నములన్నియు [illegible] జనులు అటువంటి ప్రభుత్వమునందు భక్తిగలిగియుండజాలమని చెప్పుచున్నారట. కొన్ని ప్రదేశములందు అల్లరిజనులు [illegible] పోటీగా ఏర్పాటు చేసి ఇప్పటి ప్రభుత్వమునకు విధేయులై యున్నవారలను బెదరించుచున్నారట.

కుష్ఠరోగుల చికిత్సాసౌకర్యము

ఉస్మానాబాదు జిల్లాలో [illegible] కుష్ఠరోగులున్నారట. వారి చికిత్సకై ఉస్మానాబాదు [illegible] ఒక సంచీమూల్యమైన ఏర్పాటు చేయుటకు తలచబడినది. వైద్యశాఖవారు [illegible] సహాయము చేసెదరట.

... ...

పుస్తకములు

1. జాగీర్లలోని పరిస్థితులు 0-1-2
   శ్రీ [illegible] ప్రతాపరెడ్డిగారు
2. మొగలాయి కథలు [రెండవ భాగము] 0-1-2
3. మాలతీగుచ్ఛము (కథలు) 0-1-2
   శ్రీ [illegible] హనుమంతరావు పంతులుగారు
4. ఎల్లోరా అజంతా 0-1-2
   శ్రీ [illegible] గారు
5. మణిమేఖల (కథ) 0-1-2
   శ్రీ [illegible] కమలావతీదేవిగారు
6. యం. యన్. రాయ్ (జీవితము) 0-1-2
   శ్రీ [illegible] హనుమంతరావుగారు
7. నాకొడుకు (కథ) 0-1-2
   శ్రీ [illegible] హనుమంతరావుగారు
8. అనువంశికము - వాహకులు 0-1-2
   శ్రీ [illegible] రావుగారు
9. బమ్మెర పోతన 0-1-2
   శ్రీ [illegible] గారు
10. పూరి 0-1-2
    గాంధి-జవహర్లాల్-
    సర్ [illegible] మొదలగువారు
11. ప్రతిఫలం (కథ) 0-1-2
    శ్రీ [illegible] వెంకట్రావుగారు

పోస్టేజి ప్రత్యేకము:-
ఆంధ్ర పబ్లిషింగ్ కంపెని,
సుల్తానుబజారు హైదరాబాదు, దక్కన్.

క్రొత్త రికార్డులు

ప్రతి [illegible] ప్రతి భాషలో దొరకును

క్రొత్త క్రొత్త సినిమా రికార్డులు రేడియో, హిజ్‌మాస్టర్సు వాయిస్ వారి [illegible] కంపెనీయొక్క ఎలెక్ట్రిక్ [illegible] యు బ్యాటరీ సెట్లు మావద్ద ఉన్నవి. కెమెరా ఫోటో సామానులు, [illegible] రేడియో, గ్రామఫోనుల రిపేరింగుకూడా చాలా మంచిగా చేయబడును.

"[illegible]" వ్యాపారము ఉదయము 11 నుండి సా 7-30 వ

బీ. జీ. చిమల్గి [illegible], [illegible]
బ్రాంచి: [illegible], చార్కమాన్, [illegible]. హైదరాబాదు, ద,

చందా వివరాలు
సంవత్సరము చందా 2 హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, ౧-౦-౦ ,,
బ్రిటిష్ ఇండియాలో సంవత్సరం ౬ కల్దారు
విడిప్రతి ౦-౦-౨
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

Volu 17 — No 61 | *Published on every Monday and Thursday — Hyderabad Dn* | 1[illegible]—12—1942

(గత పేజీ తరువాయి)

[illegible]

ట్యూనీసియా

[illegible]

రష్యా

[illegible]

పీర్ పగారోగారి అత్తగారికి జెయిలు

కరాచి డిసెంబరు ౧౨

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor: S. Prathap Reddy, B. A., B. L.